# కిట్స్ గ్రంథాలయం ఒక దేవాలయం..

- డిజిటల్ గ్రంథాలయంలో విద్యాపఠనం
- ఏటా కోటి రూపాయల నిధులు విడుదల

**హసన్‌పర్తి, జూన్29 (ప్రభన్యూస్):** మండల కేంద్రంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం డిజిటల్ గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసి తెలంగాణలోనే నిట్ కళాశాల తరువాత కిట్స్ కళాశాలలోని గ్రంధాలయంలో సౌకర్యాలు ఉండడం ఎంతో గమనార్హం. కిట్స్ కళాశాలలో 1980 సంవత్సరంలో 300 పుస్తకా లతో గ్రంధాలయాన్ని ప్రారంభించారు. నేడు లక్షకు పై గా పుస్తకాలు కలిగి ఉండి విద్యార్థుల అధ్యాపకుల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించి క్రమ బద్ధమైన గ్రంధ అమెరికాగ్రంధ సూచికలను ఏర్పాటు చేసినట్లు గ్రంధాలయ అధికారి ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. పుస్తకాల కొనుగోలు వైజ్ఞానిక పత్రికల చందాలు మొదలైనసేవలు విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. నేటి యువతరం చాలా వరకు ఇంజనీరింగ్ విద్యనే ఎన్నుకుంటున్నారు. ఇలాంటి పరి స్థితులలో బిటెక్‌లో చేరిన విద్యార్థులు తమ ఉజ్వల భవి ష్యత్ కోసం మొదటి సంవత్సరం నుండే విద్యార్థులు ప్రణాళికబద్ధంగా విషయ నైపుణ్యం ఉద్యోగ నైపుణ్యా లను నేర్చుకోవడానికి గ్రంధాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని గ్రంధాలయ అధికారి తెలిపారు. లక్షమంది బిటెక్‌లో చేరుతుంటే ఉద్యోగాలేమో కొంత మం దికే దక్కుతున్నాయని అర్హులైన విద్యార్థులు లేరని సర్వే లు చెపుతున్నాయి. విద్యార్థులలో సరైన విషయ పరి జ్ఞానం కమ్యూనికేషన్స్ స్కిల్స్ లేకపోవడమే కారణమని పలువురు పేర్కొంటున్నారు. నైపుణ్యం ఉంటే ఉద్యోగా లు వెతుక్కుంటు వస్తాయని చాలా మందికి తెలియదు. నైపుణ్యాలనుసాధించడానికి గ్రంధాలయం ప్రముఖ పాత్ర వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ విభాగంలో విద్యార్థులకు 12 న్యూస్‌పేపర్స్, 132 నేషనల్, జర్నల్స్ 24 మ్యాగ్జిన్స్, విద్యార్థులకు అందుబాటులో ఉంచుతు న్నామని తెలిపారు. పోటీ పరీక్షలైన గ్రూపు1,2 సివిల్ సర్వీసెస్ పుస్తకాలు విద్యార్థుల పై చదువులకు అవసరమైన జీఆర్‌ఈ, టోఫిల్, గెట్, మ్యాట్‌కు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు కావాల్సిన ఈ జర్నల్స్ ఐపీ బ్యాస్‌డ్ విధానం కళాశాలలో ఎక్కడి నుండైన విని యోగించుకునే సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలి పారు. కళాశాల సెక్రటరీ, రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంత రావు మాట్లాడుతూ కిట్స్ కళాశాలలో విద్యా ర్థులకు నాణ్యమైన విద్యతో పాటు గ్రంధాలయ ఆవశ్యక త ఎంతైన ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. తల్లిదండ్రులకు సరైన సమాచారాన్ని అందుబాటులో తేవడానికి ప్రతి సంవత్సరం కోటి విలువ గల ఈజర్నల్స్, బుక్స్, భవిష్యత్ అవకాశాలను దృష్టిలో పెట్టుకొని సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. కళాశా లలో వైఫై సౌకర్యం కల్పించి నూతన సాంకేతిక పద్ధతు లతో సరైన సమా చారాన్ని విద్యార్థులకు అంది ంచడం జరుగుతుందని తెలిపారు. కిట్స్ కళాశాల గ్రంధాలయ అధికారి డా. కె. ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థు లు పై చదువుల కోసం ప్రాజెక్టు కోసం సీనియర్స్ ప్రిపరేషన్ కోసం డిజిటల్ లైబ్రరీ ఉపయోగపడుతుం దని తెలిపారు. దీని వల్ల వి ద్యార్థులకు కావాల్సిన సమా చారా న్ని సులభంగా అం దుకోవడం సమయాన్ని ఆదా చేయ డం అంతర్జాతీ యంగా మేధోపరంగా అవగాహన పెంచే ప్రయత్నం పరిశోధనకు ఉన్నత విద్యకు ఉద్యోగం పొం దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మొద టి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు గ్రంధాలయాన్ని వినియోగిం చుకోవడం ఎలా అనే అంశంపై అవగాహన కార్యక్రమా న్ని చేపడుతున్నట్లు దీని వల్ల విద్యార్థులకు గ్రంధాలయం పై అవగాహన వస్తుందని అధికారి తెలిపారు.



కిట్స్‌లో డిజిటల్ గ్రంధాలయం



గ్రంధాలయ అధికారి ఇంద్రసేనారెడ్డి ,కిట్స్ సెక్రటరీ, రాజ్య సభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు